# విశాల భారతి

20-07-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ | సంపుటి:4 సంచిక: 196





# తెలంగాణపై వాన గండం

- జులై 20 నుండి రాష్ట్రవ్యాప్తంగా బలమైన గాలులు
- జులై 19-25 వరకు భారీ వర్ష సూచన
- మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, పెద్దపల్లి, ఖమ్మం
- వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండండి
- చెట్ల కింద పార్కింగ్ వద్దు, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయండి
- నీటి నిల్వలకు దూరంగా ఉండండి, అప్‌డేట్స్ గమనించండి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ వాతావరణ కేంద్రం జారీ చేసిన తాజా హెచ్చరికల ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం బలంగా ఉంది. జులై 19 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితులలో గణనీయమైన మార్పులు సంభవించే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా వాతావరణ శాఖ అధికారులు పంపిన సమాచారం ప్రకారం పలు జిల్లాలలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే సూచనలు స్పష్టంగా ఉన్నాయి. గాలి వేగం పెరిగి రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉపరితల గాలులు వీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మిగతా 3లో..



# సీఎంకి కమిషన్ల కక్కుర్తి

- 2 వేల దరఖాస్తులకు 120 మందిని మాత్రమే ఎంపిక చేశారు
- మెడికల్ బోర్డులో కేవలం 20శాతం మందికే అన్‌ఫిట్ ఇచ్చారు
- అర్హులందరికీ ఉద్యోగాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు
- కమీషన్ల కోసం సంస్థను నిర్వీర్యం చేస్తున్నారు
- కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేలు మౌనంగా ఉన్నారు
- పాత పద్ధతిలో నెలకు రెండుసార్లు బోర్డు నిర్వహించాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సింగరేణి కార్మికుల మెడికల్ బోర్డు అంశంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ బోర్డును కేవలం నామమాత్రంగా నిర్వహించి కార్మికులను దారుణంగా మోసం చేసిందని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కార్మికుల ప్రయోజనాలను పణంగా పెట్టినట్లు

మిగతా 2లో..

# అద్దంకి, బల్మూరిలకు మంత్రి హోదా..!

అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌లకు మంత్రి హోదా

- పదవీకాలం వరకు ఈ హోదా వర్తిస్తుంది
- ప్రతిపక్ష విమర్శలను సమర్థంగా తిప్పికొడుతున్నారు
- సీఎం రేవంత్ రెడ్డికి వీరు నమ్మకస్థులు
- పార్టీకి కష్టపడే వారికి దక్కిన గౌరవం
- కాంగ్రెస్ శ్రేణుల్లో జోరు పెంచిన నిర్ణయం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కీలక రాజకీయ నిర్ణయం తీసుకుంది. శాసన మండలిలో ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, డాక్టర్ వెంకట్ నర్సింగ్ రావు బాల్మూరిలకు రాష్ట్ర మంత్రి హోదాను కల్పిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ప్రత్యేక హోదా వారి పదవీకాలం ముగిసే వరకు కొనసాగుతుంది. ప్రభుత్వ పనితీరును మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ హోదా ద్వారా వారు ప్రభుత్వ కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం లభిస్తుంది. పరిపాలనాపరంగా నిర్ణయాలు తీసుకోవడంలో లేదా ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వీరు ముఖ్యమంత్రికి అదనపు బలంగా మారుతారనేది స్పష్టమవుతోంది. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ అంతర్గత వర్గాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది.

మిగతా 2లో..




- ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ పిలుపు
- తన ఇంటి వద్ద ఉంటానని ఎమ్మెల్యే ప్రకటించడంతో గందరగోళం
- ఎన్నికల హామీలపై రెండు పార్టీల పరస్పర ఆరోపణలు
- శాంతిభద్రతల కోసం ఆర్మూరులో సెక్షన్ 144 అమలు
- ప్రధాన ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్, బలగాల మోహరింపు

# ఆర్మూర్‌లో వేడెక్కిన రాజకీయం

## కాంగ్రెస్, బీజేపీల మధ్య సోషల్ వార్‌తో ఉద్రిక్తత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. స్థానిక కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య జరుగుతున్న తీవ్రమైన మాటల యుద్ధం సోషల్ మీడియా వేదికల నుండి క్షేత్రస్థాయి వరకు పాకింది. ముఖ్యంగా అంకాపూర్ గ్రామంలో బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎమ్మెల్యేను నిలదీసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించగా, తన ఇంటి వద్దే వేచి ఉంటానని రాకేశ్ రెడ్డి సవాల్ విసరడంతో ఉద్రిక్తత పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక రాజకీయాలు రసవత్తరంగా మారాయి. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసేందుకు ఆర్మూర్ పట్టణం, అంకాపూర్ గ్రామంలో 144 సెక్షన్ విధించారు. ఇరువర్గాల కార్యకర్తల పోటాపోటీ ఆందోళనలతో ఆర్మూర్ నియోజకవర్గం మొత్తం ఒక్కసారిగా అట్టుడికిపోతోంది. శాంతి భద్రతల దృష్ట్యా భారీ పోలీసు బలగాలను మొహరించారు. రాజకీయ వివాదానికి ప్రధాన కారణం ప్రభుత్వ పథకాలపై జరుగుతున్న విమర్శలే. సీఎం రేవంత్ రెడ్డి యువతులకు ఎలక్ట్రిక్ బైక్‌లు ఇస్తామని ప్రకటించి మోసం చేశారని బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు చాలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి గతంలో ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నేతలు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. తాను గెలిస్తే ప్రతి గ్రామంలో రూపాయికే వైద్యం అందుబాటులో ఉంచుతానని, సొంత డబ్బుతో ప్రతి ఊరిలోనూ ఇళ్లు నిర్మిస్తానని ఆయన ప్రజలకు వాగ్దానం చేశారు. అయితే అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా ఆ హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ చర్చ ఇప్పుడు ఆర్మూర్ ప్రజల్లో పెద్ద ఎత్తున హాట్ టాపిక్‌గా మారింది. రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో కూడా ఈ రాజకీయ పోరు తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు, విమర్శలతో పోస్టు పెడుతున్నారు. ఆన్‌లైన్ వేదికలపై జరుగుతున్న ఈ రచ్చ క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలను మరింత రెచ్చగొడుతోంది. అంకాపూర్ ఎమ్మెల్యే నివాసం ముట్టడి ఘటన తర్వాత ఆర్మూర్ ప్రధాన కూడళ్లలో ఉద్రిక్తత నెలకొంది. నిరసనలు, ప్రతి నిరసనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయ నాయకుల మాటలతో కార్యకర్తలు

మిగతా 2లో..



## ఎన్నడూ లేని కరువు ఈసారి వచ్చే ఛాన్స్

- వర్షా లు తక్కువై నీటి ఎద్దడి రానుంది
- వరిని తగ్గించి, తక్కువ నీటి పంటలను సాగు చేయాలి
- గ్రామాల్లో నీటి లభ్యతను అధికారులు పర్యవేక్షిస్తారు
- మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రత్యేక ప్రణాళిక
- జిల్లా స్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణ
- ప్రజలంతా నీటిని వృథా చేయకుండా ఆదా చేయాలి

02

# కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య చీకటి ఒప్పందం

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్ములాటలతో రాష్ట్రం భ్రష్టు పడుతోంది
- బీఆర్ఎస్ దారిలోనే రేవంత్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తోంది
- సింగరేణి, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే చెల్లించాలి
- యువతకు ఇచ్చిన హామీలను ఏ ప్రభుత్వమూ నెరవేర్చలేదు
- కేసీఆర్, రేవంత్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉంది
- వీరి పాలన అంతానికి మోదీ వస్తున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ సాధనలో కీలకమైన నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలను బీఆర్ఎస్ విస్మరించిందని, అదే బాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అడుగులు వేస్తూ ప్రజలను దగా చేస్తోందని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో జగన్నాటకం

మిగతా 2లో..



## ఇందిరమ్మ గృహప్రవేశంలో మంత్రి పొంగిలేటి

- పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు

04

# దేవుడిపై ఒట్టేసి మాట తప్పారు

- రుణమాఫీపై రేవంత్ మాట తప్పారు
- వెంటనే రంగనాయక సాగర్ నీరు విడుదల చేయాలి
- రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారు
- ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల దందా పెరిగింది
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ రంగం కుంటుపడింది
- సమస్యలు తీర్చకపోతే రైతు ఉద్యమం తప్పదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సిద్దిపేటలో జరిగిన రైతుల మహా పాదయాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుడి సాక్షిగా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో భద్రాద్రి రాముడు, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి, వేములవాడ రాజన్న, కొమురవెల్లి మల్లన్న, ఏడుపాయల దుర్గమ్మ తల్లి పేర్ల మీద ఒట్లు వేసి మరీ మాట తప్పారని మండిపడ్డారు. పాలకులు చేసే ఇటువంటి తప్పుడు పనులు రాష్ట్రానికి అరిష్టమని ఆయన హెచ్చరించారు. రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి వెంటనే నీటిని విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రకటించారు. రేవంత్ రెడ్డి స్పందించని పక్షంలో, రాష్ట్రంలోని

మిగతా 3లో..

# అద్దంకి, బల్మూరిలకు మంత్రి హోదా..!




**మొదటిపేజీ తరువాయి**

అద్దంకి దయాకర్, బాల్మూరి వెంకట్ ఇద్దరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను దీటుగా తిప్పికొట్టడంలో వీరిద్దరూ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారు. మీడియా చర్చల్లో, బహిరంగ సభల్లో పార్టీ విధానాలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాల వ్యూహాలను అడ్డుకోవడంలో వీరు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, అధిష్టానం నమ్మకాన్ని గెలుచుకున్న వీరిద్దరికి ఇప్పుడు లభించిన మంత్రి హోదా, వారి సేవలకు తగిన గుర్తింపుగా భావించవచ్చు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు పెద్ద ప్రేరణగా నిలుస్తుంది. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతం కోసం ఇలాంటి కీలక నాయకులను ముఖ్యమంత్రి మరింతగా ప్రోత్సహించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇది పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. మంత్రి హోదా కల్పించడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తగిన సమయంలో సముచిత గౌరవం లభిస్తుందనే సంకేతాలను ఆయన ఈ చర్య ద్వారా పంపారు. గత కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు బిగిస్తోంది. ఈ క్రమంలో బలమైన నాయకులు అవసరం. అద్దంకి దయాకర్, బాల్మూరి వెంకట్ వంటి వాగ్ధాటి గల నాయకులకు అధికారికంగా మంత్రి హోదా కల్పించడం ద్వారా, ప్రభుత్వ పరంగా వారు మరింత బలం పుంజుకుంటారు. ఇది ముఖ్యమంత్రికి ఉన్న రాజకీయ సమర్థతను, పార్టీలో ఆయన పట్టును మరింత పెంచుతుంది. ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న విమర్శలకు పదునైన సమాధానాలు చెప్పడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారని సీఎం నమ్ముతున్నారు. ఈ రాజకీయ వ్యూహం రానున్న రోజుల్లో మరింత ఫలితాలను ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు బలంగా నమ్ముతున్నాయి. ప్రస్తుత రాజకీయాల్లో పదవులు కేవలం హోదా కోసం మాత్రమే కాకుండా, బాధ్యతల నిర్వహణ కోసం కూడా ముఖ్యం. అద్దంకి దయాకర్, బాల్మూరి వెంకట్లకు లభించిన ఈ పదవి వల్ల వారికి ప్రభుత్వ పరంగా కొన్ని అధికారాలు లభిస్తాయి. దీనివల్ల వారు తమ నియోజకవర్గాల్లో లేదా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయవచ్చు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం వారికి పెరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయాలు తీసుకుంటూనే, పార్టీలోని కీలక నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. మంత్రి హోదా పొందిన ఎమ్మెల్సీలిద్దరూ ఇకపై ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడంలో మరింత చురుకుగా పనిచేస్తారనే ఆశాభావం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇది ప్రభుత్వానికీ ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేందుకు ఒక గొప్ప అవకాశం అని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో భాగంగా కనిపిస్తోంది. బాల్మూరి వెంకట్ యువ నాయకుడిగా, అద్దంకి దయాకర్ వాగ్ధాటిగల నేతగా ఇప్పటికే తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఇద్దరికీ ఒకేసారి మంత్రి హోదా కల్పించడం ద్వారా ముఖ్యమంత్రి సమతుల్యతను పాటించారు. ప్రతిపక్షాల విమర్శలను చిత్తు చేయడంలో వీరిద్దరి పాత్ర చాలా కీలకం. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచడంలో, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వసనీయతను నిలబెట్టుకోవడంలో వీరిద్దరూ బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చడమే ఇప్పుడు వీరి ముందున్న ప్రధాన లక్ష్యం. రాజకీయంగా వీరిద్దరి ఎదుగుదల కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం చేకూరుస్తుంది. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన మార్పులకు నాంది పలికే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం స్థిరంగా దూసుకుపోవడానికి ఇది దోహదపడుతుంది.

## వేతనాలు పెంచకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

**విశాల భారతి, బీబీపేట్ :** ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ (TUCI) నిజామాబాద్ జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం నగరంలోని టీఎన్జీవోస్ భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యవక్తలుగా వచ్చిన యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ విపరీతంగా పెరిగిన ధరలు, రోజురోజుకు పెరుగుతున్న పనిభారంతో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన పనిభారంతో అనారోగ్యాలకు గురవుతూ, ఉద్యోగాలు వదులుకుంటున్నారన్నారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకపోవడం అన్యాయమన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా, సిబ్బంది సంఖ్య పెంచట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులతో, పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలకు పెంచి, రిటైర్ అయిన వారికి 5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. నాన్ టీచింగ్ వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, వీక్లీఆఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ హాస్టల్స్ లో పనిచేస్తున్న సిబ్బందికి కేజీబీవీ తరహాలోనే వేతనాలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో అన్యాయానికి గురైన వీరికి, మూడేళ్లుగా ఈ ప్రభుత్వం కూడా మొండి చేయి చూపుతుందని ఆగ్రహం వ్యక్తచేశారు.

# సీఎంకి కమిషన్ల కక్కుర్తి



**మొదటిపేజీ తరువాయి**

స్పష్టమవుతోందని ఆమె ఆరోపించారు. సింగరేణిని రక్షించాలని లేదా కార్మికులకు భరోసా కల్పించాలని ప్రభుత్వం అస్సలు అనుకోవడం లేదని ఆమె ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియలో పారదర్శకత లోపించడం వల్ల వేల సంఖ్యలో ఉన్న కార్మికులు ఆందోళన చెందుతున్నారు. తమకు న్యాయం జరగడం లేదని కార్మికులు ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కార్మికుల బాగోగులను విస్మరించి సొంత అజెండాతో ముందుకు వెళ్తున్నారని కవిత ఆరోపించారు. మెడికల్ బోర్డు కోసం సుమారు రెండు వేల మంది కార్మికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తుంటే ప్రభుత్వం కేవలం నూట ఇరవై మంది పేర్లను మాత్రమే ప్రకటించడం ఘోరమైన అన్యాయం. ప్రకటించిన ఆ జాబితాలో కూడా ఇరవై ఎనిమిది మంది కార్మికులకు తమను మెడికల్ బోర్డుకు పిలిచినట్లు కనీస సమాచారం లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతోంది. మెడికల్ బోర్డుకు హాజరైన వారిలో కేవలం ఇరవై శాతం మందిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం వెనుక కుట్ర దాగి ఉందని ఆమె స్పష్టం చేశారు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న వేల మంది కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. తమ డిమాండ్ నెరవేరే వరకు తెలంగాణ రక్షణ సేన వెనకడుగు వేయకుండా నిరంతరంగా ఉద్యమిస్తుందని, కార్మికుల పక్షాన పోరాడుతుందని ఆమె తేల్చి చెప్పారు. ప్రభుత్వం నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించిన తర్వాతనే భయపడి రెండు రోజుల పాటు మెడికల్ బోర్డును నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుందని కవిత విమర్శించారు. కాంట్రాక్టర్ల నుంచి వచ్చే భారీ కమీషన్లకు ఆశపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణిని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. గతంలో అమలులో ఉన్న పారదర్శకమైన అన్‌ఫిట్ ప్రక్రియను యథాతథంగా కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ నాయకుల తీరుపై సింగరేణి ప్రాంత ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆమె హెచ్చరించారు. సింగరేణి కార్మికుల ఓట్ల ద్వారా గెలుపొందిన కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబు చెప్పలేక సిగ్గుతో తలదించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని కవిత ఎద్దేవా చేశారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై ఆ ప్రాంత ఎమ్మెల్యేలు ఎందుకు మౌనంగా ఉన్నారని, వారు ఏం చేస్తున్నారని ఆమె నిలదీశారు. మీ ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకుంటారా లేక బతిమాలుకుంటారా అనేది వారే నిర్ణయించుకోవాలని కవిత ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజా ప్రతినిధులుగా కార్మికుల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆమె గుర్తు చేశారు.



## బిఆర్ఎస్ సీనియర్ నాయకునీకుమారునికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు

**విశాల భారతి జులై 19 గూడూరు**

గూడూరు మండలం పొనుగోడు గ్రామం. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరాజు చిన్న వీరయ్య పెద్ద కుమారుడు పోతరాజు రవి కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ అయి. గాయాలపాలై హనుమకొండ ఆసుపత్రిలో చికిత్స పొంది వారి స్వగృహమైన పొనుగోడు గ్రామమునాకు. వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొనీ పరామర్శించడం పోతరాజు రవికి. బిఆర్ఎస్ పార్టీ తరఫున. 11000. అక్షరాల పదకొండు వేల రూపాయలు. ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్ , గూడూరు టౌను అధ్యక్షులు చీదురు వెంకన్న , మండల మాజి కో ఆప్షన్ సభ్యులు , ఎండి రహీం , ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు , బోడ ఎల్లయ్య ,సీనియర్ నాయకులు , సంపంగి రాములు ,గుగులోతు రామచందర్ ,దోమ వెంకన్న ,పొనుగోడు గ్రామస్తులు ,మాజీ సర్పంచ్ ముదురు బిక్షపతి , సీనియర్ నాయకులు బెజ్జం రమేష్ , పోతరాజు చిన్న వీరయ్య , పాల్గొన్నారు

# కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య చీకటి ఒప్పందం

**మొదటిపేజీ తరువాయి**

ఆడుతున్నారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ధనదాహం, సీఎం రేవంత్ రెడ్డికి అధికార దాహం తప్ప ప్రజల క్షేమం పట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ఇద్దరు నాయకులు కేవలం రాజకీయ స్వార్థం కోసం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి భ్రష్టు పట్టిస్తున్నారు. కేటీఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలు అధికారం కోల్పోయిన బాధను మాత్రమే ప్రతిబింబిస్తున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ కుమ్ములాటలు అవినీతి, అహంకారాల కలయికగా సాగుతున్నాయని ఆయన విశ్లేషించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనా విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తూ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్ల కాలంలోనే రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలను, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రావాల్సిన రూ.12 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం సతాయించడం వల్ల అభివృద్ధి పనులు స్తంభించిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు చేసిన తప్పులనే ప్రస్తుత ప్రభుత్వం పునరావృతం చేస్తూ ఆర్థిక క్రమశిక్షణను పూర్తిగా గాలికొదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాల వలె వ్యవహరిస్తున్నాయని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. గతంలో కేటీఆర్ నిరుద్యోగుల పట్ల అహంకారంతో వ్యవహరిస్తే, నేడు రేవంత్ సర్కార్ అదే అహంకారాన్ని ప్రదర్శిస్తోందని ఆయన మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, గత రెండున్నరేళ్లలో ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రెండు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర కలిగిన పార్టీలు ఇప్పుడు మళ్ళీ కొత్త నాటకాలకు తెరలేపుతున్నాయని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగంపై మాట్లాడే నైతిక హక్కు ఈ రెండు పార్టీలకు ఏమాత్రం లేదని, యువతను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయని ఆయన ఆరోపణలు చేశారు. యువతకు తాము న్యాయం చేస్తామంటూ కేటీఆర్ నిర్వహిస్తున్న యువ సంగ్రామ సభ పట్ల ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో యువతను విస్మరించిన కేటీఆర్ ఇప్పుడు మళ్ళీ సభలు నిర్వహించడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు యువతను ఏమాత్రం పట్టించుకోని నాయకులు ఇప్పుడు విపక్షంలో కూర్చుని కపట నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. గతంలో యువ డిక్లరేషన్ పేరిట భారీ హామీలు ఇచ్చిన కేటీఆర్, ఆ హామీలు ఎందుకు నెరవేర్చలేదని ఆయన నిలదీశారు. ఇప్పుడు యువ సంగ్రామ సభ ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారని, తమ స్వార్థం కోసం యువతను బలిపశువులను చేస్తున్న నేతలను ప్రజలు త్వరలోనే తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరిస్తూ సీఎం రేవంత్ రెడ్డిని ఔరంగజేబుతో, కేటీఆర్‌ను ఆదిల్ షాతో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పోల్చారు. ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తున్న ఈ నాయకులను ఎదుర్కొనేందుకు ఛత్రపతి శివాజీ వలె ప్రధాని మోదీ వస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్న ఈ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తప్పుడు ఆరోపణలతో కాలక్షేపం చేయడం మాని, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఆశలను వమ్ము చేస్తున్న ఈ రెండు పార్టీల తీరుపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ఎన్నడూ లేని కరువు ఈసారి వచ్చే ఛాన్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న మార్పులు, ముఖ్యంగా ఎల్ నినో ప్రభావం రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంపై తీవ్రమైన ప్రభావం చూపనుంది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తాజా హెచ్చరికల ప్రకారం, మునుపెన్నడూ చూడని రీతిలో ఈసారి కరువు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గిపోవడంతో, రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటువంటి సవాలును ఎదుర్కోవడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ముందస్తు ప్రణాళికలతో ప్రజలను ఆదుకోవడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రకృతి విపత్తుల వల్ల కలిగే నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు, ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ సమగ్రమైన వ్యూహరచన చేస్తోంది. నీటి వనరులను పొదుపుగా వాడుకోవడం ద్వారా మాత్రమే రాబోయే కాలాన్ని ఎదుర్కోవడం సాధ్యమవుతుందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. రైతులు తమ పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని, ముఖ్యంగా వరి వంటి నీటి వినియోగం ఎక్కువ అవసరమయ్యే పంటలకు స్వస్తి చెప్పాలని మంత్రి సూచిస్తున్నారు. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల వైపు మళ్లడం వల్ల, సాగునీటి కొరత ఉన్న సమయంలో కూడా రైతులు నష్టపోకుండా ఉండే అవకాశం ఉంటుంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృతమైన ప్రచార కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టనుంది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులతో మమేకమై వారికి తగిన సలహాలు, సూచనలు అందించనున్నారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో ఎల్ నినో పరిస్థితిపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు రైతులకు మార్గదర్శనం చేయాలని నిర్ణయించారు. రైతులు ఈ కీలక సమయంలో పంటల విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని మంత్రి కోరారు. తద్వారా పెట్టుబడి నష్టాలను తగ్గించుకోవచ్చని ఆయన రైతులకు భరోసా కల్పిస్తున్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాటు ప్రజలందరి సహకారం ఈ విపత్కర సమయంలో ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. కరువు పరిస్థితులను అధిగమించడానికి ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, నీటిని వృథా చేయకుండా ఆదా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వాతావరణ శాఖ అందిస్తున్న తాజా సమాచారం మేరకు, ఈ సంవత్సరం వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ హెచ్చరికలను గమనించి, ప్రజలు ముందస్తుగా సిద్ధం కావాలని కోరుతున్నారు. సాగునీరు, తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తోంది. అయితే, ప్రజల భాగస్వామ్యం లేనిదే ఈ ప్రయత్నాలు పూర్తిగా సఫలం కావు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములై, ప్రభుత్వానికి అండగా నిలిచి, సంక్షోభ సమయాన్ని సమర్థవంతంగా దాటవేయాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ప్రజలు ఈ విషయాన్ని బాధ్యతగా స్వీకరించాలి. సాధారణంగా తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం కంటే ఎక్కువ ప్రాంతం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం భూగర్భ జలాలు గణనీయంగా పడిపోవడం వల్ల, చెరువులు, కుంటలు కూడా ఆశించిన స్థాయిలో నిండడం లేదు. ప్రభుత్వ డేటా ప్రకారం, గత ఐదు ఏళ్ల సగటు వర్షపాతంతో పోలిస్తే, ఈసారి వర్షాలు తక్కువగా కురిసే అవకాశం 30 శాతం ఎక్కువగా ఉంది. వేసవిలో తాగునీటి సరఫరాపై ప్రభావం పడకుండా, మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. చెక్ డ్యామ్‌ల వద్ద నీటిని నిల్వ ఉంచడం, కాలువలలో వృథాను అరికట్టడం వంటి పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో మానిటరింగ్ కోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామంలో నీటి లభ్యతను పర్యవేక్షిస్తున్నారు. రైతులు ఈ గణాంకాలను గమనించి, సాగులో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. ఈ కరువు కాలంలో రైతులు ఎదుర్కోబోయే ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతోంది. వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటలైన మినుము, పెసర, శనగ, వేరుశనగ వంటి పంటల వైపు మళ్లాలని సూచిస్తోంది. దీనివల్ల రైతులకు ఆర్థికంగా లాభం చేకూరడమే కాకుండా, నీటి వినియోగం కూడా గణనీయంగా తగ్గుతుంది. ఎల్ నినో ప్రభావం వల్ల వచ్చే మార్పులపై శాస్త్రీయ విశ్లేషణ చేస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా వాతావరణ మార్పులను అర్థం చేసుకుని, నీటిని పొదుపుగా వాడడం ద్వారా మన వనరులను కాపాడుకోవాలి. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ, కరువును జయించే దిశగా అడుగులు వేయాలి. సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, అందరూ బాధ్యతగా ఉంటే, ఈ క్లిష్ట సమయాన్ని మనం సులభంగా ఎదుర్కొని, భవిష్యత్తులో సుస్థిర అభివృద్ధి వైపు ముందుకు సాగవచ్చు.




# ఆర్మూర్‌లో వేడెక్కిన రాజకీయం

**మొదటిపేజీ తరువాయి**

వీధుల్లోకి రావడం, రాళ్లు రువ్వుకోవడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తూ ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్యులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ కక్షలు, ప్రతీకారాలతోనే సమయం వృథా అవుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిని నివారించేందుకు రాజకీయ పార్టీలు సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోలీసు యంత్రాంగం పరిస్థితిని గమనిస్తూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఆర్మూర్ పట్టణంలోని కీలక ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తూ, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం ఆందోళనలు తీవ్రతరం అవుతాయనే సమాచారంతో పోలీస్ ఉన్నతాధికారులు ఆర్మూర్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి ఊరేగింపులు, సభలు, సమావేశాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అంకాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద భారీగా బలగాలను ఉంచారు. ఒకవేళ పరిస్థితి చేజారితే అదనపు బలగాలను దించేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఆర్మూర్ ప్రజల్లో కొంతలో కొంత ఊరట కలిగిస్తున్నాయి. అధికార యంత్రాంగం కూడా ఈ వ్యవహారంలో చొరవ తీసుకుని రాజకీయ నాయకులతో చర్చలు జరపాల్సిన పరిస్థితి వచ్చింది. రాబోయే రోజుల్లో ఆర్మూర్ రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ప్రభుత్వంపై ప్రతిపక్షాల ఒత్తిడి, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా అధికార పార్టీ నిరసనలు ఈ నియోజకవర్గంలో కొత్త సమీకరణాలకు దారితీస్తున్నాయి. ప్రజలు తాము ఎన్నుకున్న నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి పెడితే బాగుంటుందని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే క్రమంలో ప్రజలను పక్కన పెట్టడం సరికాదని మేధావులు చెబుతున్నారు. రాకేశ్ రెడ్డి హామీలు, రేవంత్ రెడ్డి పథకాలపై జరుగుతున్న ఈ రాజకీయ పోరు మున్ముందు మరెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి. ఆర్మూర్ ప్రజలు మాత్రం శాంతిని కోరుకుంటున్నారు. అభివృద్ధి కంటే రాజకీయ ఆధిపత్యమే ప్రధానంగా మారిపోవడంతో ఆర్మూర్ రాజకీయాలు రోజురోజుకూ మరింత ఉద్రిక్తంగా, సంక్లిష్టంగా తయారవుతున్నాయి. ఏది ఏమైనా ఆర్మూర్ రాజకీయ పరిస్థితి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## 20వ తేదీ ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**విశాలభారతి,మెదక్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీన ప్రజల నుంచి వచ్చే గ్రీవెన్స్ దరఖాస్తులను హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ నెల 20వ తేదీ సోమవారం ఉమ్మడి జిల్లా మంత్రి వర్గ సమావేశం సంగారెడ్డిలో నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశానికి హాజరు కావాల్సి ఉంది. దీంతో మెదక్ కలెక్టరేట్‌లో అధికారులు అందుబాటులో ఉండరని, ఆరోజు ప్రజల నుంచి స్వీకరించాల్సిన గ్రీవెన్స్ దరఖాస్తులను హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరిస్తామని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**బొట్ల పరమేశ్వర్**

**ఆలేరు, విశాలాభారతి:** కరెంటు కోతలు, లోవోల్టేజ్ సమస్యలతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆలేరు మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు విద్యుత్ సమస్యలు మరింత భారంగా మారాయని అన్నారు. వర్షాలు లేక బోరుబావుల పైనే ఆధారపడుతున్న రైతులకు సరైన విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. లోవోల్టేజ్ కారణంగా మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోతుండటంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తామని ప్రకటించినప్పటికీ, చాలా ప్రాంతాల్లో 6 నుంచి 7 గంటలే విద్యుత్ అందుతోందని, అది కూడా నిర్ణీత సమయాల్లో కాకుండా విడతల వారీగా సరఫరా చేస్తున్నారని విమర్శించారు. 350 నుంచి 400 వోల్టులు రావాల్సిన చోట 200 నుంచి 250 వోల్టులు మాత్రమే వస్తుండటంతో మోటార్లు దెబ్బతింటున్నాయని చెప్పారు. పంటల కీలక దశలో విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వెంటనే నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించి లోవోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని బొట్ల పరమేశ్వర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను విస్మరించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



## శేరిలింగంపల్లిలో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

**చందానగర్ పీజేఆర్ స్టేడియం సమీపంలో జెండా ఆవిష్కరణ**

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా పండుగలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పీజేఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై జెండా పండుగను విజయవంతం చేశారు.శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తెలంగాణ రక్షణ సేన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ సేవతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు జెండా పండుగ నిర్వహించడం ద్వారా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపడంతో పాటు సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని అన్నారు.జెండా పండుగ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం నాయకులు తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు షేక్ అస్లాం, విష్ణు చారి, మురుగేసన్, దయానంద్, లక్ష్మి, మాధవి, సందీప్, ప్రవీణ్, శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవుడిపై ఒట్టేసి మాట తప్పారు

**మొదటిపేజీ తరువాయి**



ప్రతి గ్రామం నుండి రైతులు దండులా కదులుతారని, తమ హక్కుల కోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వ హయాంలో ఎరువుల కొరత అనే మాటే ఎక్కడ వినిపించలేదని, ప్రతి రైతుకు అందుబాటులో ఎరువులు ఉండేవని హరీశ్ రావు గుర్తు చేశారు. ప్రస్తుత పాలనలో రైతులు ఎరువుల బస్తా కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తూ అడ్డగోలుగా ధరలను పెంచేసి, యాప్ పేరుతో రైతులను మభ్యపెడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం కేవలం మాటలతో కాలక్షేపం చేస్తోంది తప్ప, క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన కనీస సదుపాయాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎరువుల విషయంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతోందని, అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి వాస్తవ పరిస్థితులను గమనించాలని ఆయన ఘాటుగా హెచ్చరించారు. యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోళ్లలో రైతులు పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతమని హరీశ్ రావు పేర్కొన్నారు. పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు పడిగాపులు కాయాల్సి వచ్చిందని, కళ్ళాల్లోనే రోజుల తరబడి పడిగాపులు కాయడం దురదృష్టకరమని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళం నెలకొందని ఆయన చెప్పారు. క్వింటాకు నాలుగైదు కిలోల చొప్పున తరుగు పేరుతో రైతులను మిల్లర్లు, దళారులు నిలువునా దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఉండిపోయిందే తప్ప, రైతులకు అన్యాయం జరగకుండా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. రెండు నెలల పాటు రైతులు పడిన వేదన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, ఇది రైతుల పట్ల ఈ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం కుంటుపడుతోందని హరీశ్ రావు తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఒకప్పుడు సంక్షేమ పథకాలతో వెలుగులు నిండిన రైతుల జీవితాల్లో, ఇప్పుడు చీకట్లు కమ్మాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పడం వలనే రాష్ట్రానికి ఈ దుస్థితి దాపురించిందని, ఆయన బాధ్యతారాహిత్యం వల్ల రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారని ఆయన విశ్లేషించారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా కాలయాపన చేయడం, సకాలంలో నీటి విడుదల చేయకపోవడం వంటి నిర్ణయాలు రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేసే పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వం మెడలు వంచే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు భరోసా కల్పించాలని, లేని పక్షంలో పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హరీశ్ రావు హెచ్చరించారు. రైతుల మహా పాదయాత్రలో వ్యక్తమైన జనసందోహం, ప్రభుత్వ తీరుపై ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి నిదర్శనమని ఆయన చెప్పారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట పెట్టుబడి సాయం, ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి ప్రాథమిక అంశాల్లో ప్రభుత్వం పారదర్శకతను పాటించాలని ఆయన కోరారు. దళారుల దోపిడీని అరికట్టి రైతులకు మద్దతు ధర దక్కేలా చూడాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే, ఊరూరా రైతులు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.



## అటవీ రక్షణ చేస్తున్న ఉద్యోగులపై దాడి చేయడం హేయమైన చర్య

**దాడిని ఖండించిన అటవీ ఉద్యోగుల సంఘం నాయకుడు గోవింద్**

**అశ్వాపురం, విశాల భారతి :**

అడవులను కాపాడుతున్నది కూడా గిరిజన ఉద్యోగులేనని, వారిపై కూడా దాడి చేసి కొట్టారని జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మణుగూరు యూనిట్ వి గోవింద్ అన్నారు. ఆదివారం ఆ సంఘం ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మనుబోతుల పాడు రిజర్వ్ ఫారెస్ట్ లో అటవీ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న సమయంలో కొందరు గొత్తికోయ గిరిజనులు అధిక సంఖ్యలో వచ్చి అటవీ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, జేసీబీ పనులను అడ్డుకోవడం, అధికారులతో వాగ్వాదానికి దిగడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి సంఘటనలు జరిగాయని దీన్ని తీవ్రంగా తీసుకున్నామన్నారు. ఫారెస్ట్ అధికారులపైనే తప్పుడు ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేయడం సరి కాదన్నారు. అలాగే కొంతమంది సోషల్ మీడియా ఇతర మాధ్యమాల్లో ఫారెస్ట్ అధికారులను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించ డాన్ని తప్పు పట్టారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నబ అటవీ అధికారుల భద్రతకు భంగం కలిగించే చర్యలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే తప్పుడు ప్రచారం చేసి ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు పద్ధం ఎర్రయ, భీమ్‌చంద్, బాబురావు పాల్గొన్నారు.

# తెలంగాణపై వాన గండం

**మొదటిపేజీ తరువాయి**



భారీ వర్షాల ప్రభావం వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉంది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ క్షేమంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు పదేపదే సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న వాతావరణ పరిస్థితుల పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం. ప్రభుత్వ అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని సూచిస్తున్నారు. ఈరోజు అంటే జులై 19న మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఖమ్మం వంటి కీలక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఈ ప్రాంతాల్లోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచనలు జారీ అయ్యాయి. జులై 20 నుంచి 25 వరకు రాష్ట్రమంతటా బలమైన గాలులు వీస్తూ వాతావరణం చల్లబడే సూచనలు ఉన్నాయి. ఈ కాలంలో వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. పశువులను కాపాడుకోవడానికి ఎత్తైన ప్రాంతాల్లో షెల్టర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిది. వర్షాల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం కూడా అప్రమత్తంగా ఉంది. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశాలు అందాయి. ఎటువంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇంటిలోనే సురక్షితంగా ఉండటం అత్యంత మేలైన నిర్ణయం అని వాతావరణ శాఖ నిపుణులు సలహా ఇస్తున్నారు. ఆరుబయట వదులుగా ఉన్న వస్తువులను వెంటనే భద్రపరచుకోవడం వల్ల గాలుల వల్ల అవి ఎగిరిపడి ఇతరులకు హాని కలగకుండా చూడవచ్చు. బలహీనంగా ఉన్న చెట్ల కింద వాహనాలను పార్క్ చేయడం ప్రమాదకరం. ముఖ్యంగా టూవీలర్లు, కార్లను చెట్ల కింద నిలపడం వల్ల గాలివానకు అవి విరిగిపడే అవకాశం ఉంది. దీనివల్ల వాహనాలు ధ్వంసమవ్వడమే కాకుండా ప్రాణహాని కూడా జరిగే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ ఈ చిన్న విషయాలను గుర్తుంచుకోవాలి. వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండటం వల్ల చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చు. మీ చుట్టుపక్కల ఉన్న వారిని కూడా హెచ్చరించండి. సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఆశ్రయం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. అందరూ సురక్షితంగా ఉండండి. వర్షం కురుస్తున్న సమయంలో డ్రైవింగ్ చేసే వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. వర్షం వల్ల రోడ్లపై దృశ్యమానత తక్కువగా ఉంటుంది కాబట్టి వాహనాలను నెమ్మదిగా నడపాలి. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయిన చోట వెళ్లవద్దు. ఆ ప్రదేశాల్లో లోతు ఎంతో తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ట్రాఫిక్ పోలీసులు లేదా స్థానిక అధికారుల సూచనలను కచ్చితంగా పాటించడం వల్ల ఇబ్బందులను ఎదుర్కోవచ్చు. మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్న ప్రాంతాల్లో అడుగు పెట్టవద్దు. ప్రయాణాల్లో ఉన్నప్పుడు ఎప్పుడూ తాజా అప్‌డేట్స్ తెలుసుకుంటూ ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించడానికి ఫోన్ నంబర్లను సిద్ధంగా ఉంచుకోవడం ఉత్తమం. ఈదురు గాలులు వీస్తున్నప్పుడు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి. ఎలక్ట్రికల్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉంది కాబట్టి జాగ్రత్త అవసరం. మీ కుటుంబ భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో భయాందోళనలకు లోనుకాకుండా ధైర్యంగా ఉండటం చాలా అవసరం. వాతావరణ శాఖ అందించే హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ ఉండటం వల్ల మీరు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండవచ్చు. సమాచారం కోసం రేడియో, టీవీ లేదా అధికారిక వెబ్ సైట్లను చూడవచ్చు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను నమ్మవద్దు. వాతావరణం అనుకూలించని సమయంలో ప్రయాణాలను వాయిదా వేసుకోవడం వల్ల ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. వృద్ధులు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. భారీ వర్షాల కారణంగా ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే సహాయక బృందాలకు ఫోన్ చేసి సమాచారం అందించాలి. తెలంగాణ ప్రజలందరూ ఈ వారం రోజులు అత్యంత జాగ్రత్తగా ఉంటూ భారీ వర్షాల ముప్పును అధిగమించాలని ఆశిస్తున్నాము. అందరూ క్షేమంగా ఉంటారని ఆశిస్తూ, వాతావరణ సూచనలను అనుసరించండి. మీ చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేస్తూ సురక్షితంగా ఉండండి.

## మీ ఆడబిడ్డలపై చేయిస్తే ఊరుకుంటారా..

- ఆదివాసి ఆడబిడ్డలంటే అంత అలుసా
- పోడు భూములు మీ జాగీరా ఆదివాసుల పైన మీ జులుం మేం ది
- మా బాణాలు , బరిసెలు తిరగబడితే ఒక్కరు మిగలరు ఖబర్దార్
- రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం మీ తీరు మార్చుకోకపోతే ప్రతిఘటన తప్పదు
- అడవి సంపద స్మగ్లర్లను దమ్ముంటే పట్టుకుంటారా
- అందులో మీ వాటా పోతుందని వదిలేస్తున్నారా వారి వెనక రాజకీయ అండదండలు ఉన్నాయని చేతగాక చూస్తున్నారా
- ఫారెస్ట్ అధికారులు మీ అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తే గిరిజన జాతి చూస్తూ ఊరుకోదు
- ఎన్నాళ్ళు మీ దాడులు మా ఆదివాసుల పైన ఇక చల్ల నేరదు
- ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫారెస్ట్ అధికారులను అరెస్టు చేయాలి
- ఆదివాసి మహిళా నేత కంగాల రమణకుమారి ఆగ్రహం

**భద్రాచలం, విశాల భారతి:**



అశ్వాపురం మండలంలో పోడు భూముల పై ఫారెస్ట్ అధికారుల జోక్యం సరైనది కాదని ఆదివాసీ మహిళల పైన విచక్షణ రహితంగా దాడి చేసిన తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసులంటే ప్రతి ఒక్కరికి అలసిపోయిందని ఆదివాసీ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించటం సరైన పద్ధతి కాదని ఆమె హెచ్చరించారు. అదే అగ్రవర్ణ ఆడవారిని అలా చేస్తారా అగ్రవర్ణ ఆడవాళ్లకు ఒక న్యాయం ఆదివాసి ఆడబిడ్డలకు ఒక న్యాయము ఇదే నా ఫారెస్ట్ అధికారులు నేర్చుకున్నది. గిరిజనుల వ్యవసాయం అంటేనే పోడు భూముల సాగు వ్యవసాయం అని చరిత్ర చెబుతుంది. అది మరచి ఫారెస్ట్ అధికారులు నేలవిడిసి సాము చేయటం సరైన పద్ధతి కాదని ఆమె ధ్వజమెత్తారు. తరతరాలుగా ఆదివాసులను అడవి నుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని రాజ్యాంగం కల్పించిన చట్టాలను హక్కులను కాలరాస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఏజెన్సీలో చట్టాలను అమలు చేయని చేతకాని దద్దమ్మ ప్రభుత్వాలు ఉన్నంతకాలం ఆదివాసుల పైన దాడులు జరుగుతూనే ఉంటాయని ఆమె హితవు పలికారు. అశ్వాపురం ఆదివాసుల పైన జరిగిన దాడి రాజ్యాంగ విరుద్ధమని ప్రజాస్వామ్య నికి ఆటంకమని ఆమె భావించారని పేర్కొన్నారు. అగ్రవర్ణ ల చేతుల్లో రాజ్యం కీలుబొమ్మగా మారిందని ఆమె ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాప్రతినిధులుగా గెలిచిన ఆదివాసి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వాలకు ఊడిగం చేస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. అగ్ర వర్ణాల మోచేతి నీళ్లు తాగుతూ భజన చేస్తున్నారని రాజ్యం లో కీలుబొమ్మలుగా మారారని ఆమె ఉద్ఘాటించారు. మన రాజ్యంలో మన పరిపాలన నీటిమీద రాతగా మారిందని ఆమె ఆవేదన చెందారు. పదవుల కోసం అగ్రవర్ణాల జెండాలు మోస్తూ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆమె అన్నారు. ఇకనైనా ఆదివాసి రాజ్యాన్ని ప్రశ్నించే వారిపైన తిరుగుబాటు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఫారెస్ట్ అధికారులు ఉద్దేశపూర్వకంగా అశ్వాపురం పోడు చేసుకున్న ఆదివాసి మహిళలపై భౌతిక దాడి కి పాల్పడ్డారని వారిని తక్షణమే ప్రభుత్వ యంత్రాంగానికి సిద్ధ శుద్ధి ఉంటే అరెస్టు చేసి పదవుల నుండి తొలగించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాల భారతి, బిచ్కుంద ;** బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో ఖాళీగా ఉన్న పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు , ఇంగ్లీష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బోటనీ, జూవలాజి, కెమిస్ట్రీ,ఫిజిక్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, మ్యాథ్స్,పోస్టులకు అర్హులైన అభ్యర్థులు తేది 21072026 మంగళవారం లోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టులో 55% మార్కులు అర్హత. పీహెచ్డీ/ సెట్ / నెట్ ఉద్యోగ అనుభవం గల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. తేది 2207 2026 బుధవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి లో డెమో, ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




## ప్రభుత్వ సేవల్లో ఆయనకు సాటిలేరు




**హెచ్‌పీ గ్యాస్ సరఫరాలో ఉత్తమ అవార్డు గ్రహీత అనంతుల లక్ష్మీనారాయణను అభినందించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**పాల్వంచ:విశాలభారతి**

ప్రభుత్వ సేవల్లో అంకితభావం, నాణ్యత, వినియోగదారుల సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తే గుర్తింపు తప్పకుండా లభిస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాల్వంచ హెచ్‌పీ గ్యాస్ కార్యాలయ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ హెచ్‌పీసీఎల్ గ్యాస్ కంపెనీ సౌత్ సెంట్రల్ జోన్ నుంచి ప్రతిష్ఠాత్మక 'ఉత్తమ అవార్డు' అందుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గృహావసర గ్యాస్ సిలిండర్లను సకాలంలో సరఫరా చేయడం, 99.9 శాతం ఈకేవైసీ పూర్తి చేయడం, 95 శాతం వినియోగదారుల గృహాల్లో భద్రతా తనిఖీలు నిర్వహించడం, 88 శాతం సురక్షా పైపులను మార్చడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఆయనకు సాటిలేరు అని. అందుకు గాను హెచ్‌పీసీఎల్ సౌత్ సెంట్రల్ జోన్ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈనెల 17న విజయవాడలోని హెచ్‌పీసీఎల్ రిటైల్ రీజనల్ కార్యాలయంలో నిర్వహించిన సౌత్ సెంట్రల్ జోన్ సేల్స్ ఆఫీసర్ల సమీక్ష సమావేశంలో చీఫ్ జనరల్ మేనేజర్ దేవేష్ పురోహిత్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు ఉమాపతి, ఆశీష్ సింఘాల్, విజయవాడ రీజనల్ మేనేజర్ కోమర శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్ సింగ్, ఖమ్మం ఏరియా సేల్స్ మేనేజర్ల చేతుల మీదుగా అనంతుల లక్ష్మీనారాయణ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న అనంతుల లక్ష్మీనారాయణను జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ త్రినాథ్ బాబులు అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ సంస్థలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని అన్నారు. జిల్లాలోని హెచ్‌పీ గ్యాస్ కార్యాలయానికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు రావడం జిల్లా ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి వినియోగదారుడి ఇంటిలో గ్యాస్ పైపులను తనిఖీ చేసి గడువు ముగిసిన వాటిని కొత్త సురక్షా పైపులతో మార్చాలని, గ్యాస్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గృహ భద్రతా తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గ్యాస్ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు .ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది రాజులపూడి రజిత, కేలోత్ నరేష్, దుర్గం రాజాబాపులను కూడా కలెక్టర్ అభినందిస్తూ, సమిష్టి కృషిని కొనసాగించి ప్రభుత్వ సేవలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**విశాల భారతి, నిజామాబాద్ :** ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం నిజామాబాద్ నగరంలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని అంబేద్కర్ కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం, కోటగల్లి శ్రీ కోట మైసమ్మ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం



అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రజల ఐక్యతకు ఈ వేడుకలు నిదర్శనమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు శేఖర్ గౌడ్, తాహెర్బిన్, కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో మంత్రి పొంగిలేటి

- పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు

**బూర్గంపాడు/ విశాలభారతి:**

మొరంపల్లి బంజర మేజర్ గ్రామపంచాయతీని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గృహనిర్మాణశాఖ మరియు సమాచార శాఖ మంత్రి ఆదివారం నాడు పర్యటించారు. ఆవుల రమణ ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొని ఆ కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదోడి సొంతింటి కళ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపు అన్ని పూర్తయినందుకు సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కూడా అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బూర్గంపాడు మండల రైతు సోదరులకు తీపి కబురు చెప్పారు. దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్ చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరిగి త్రాగు,సాగు నీటి కష్టాలు బూర్గంపాడు మండల వ్యాప్తంగా తీరనున్నట్లు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, (ఐ టి డి ఏ పి ఓ) బి రాహుల్, బూర్గంపాడు మండల అధికారులు ఎంపీడీవో జమలారెడ్డి, తహసిల్దార్ కే ఆర్ కె వి ప్రసాద్, సర్పంచ్ బొర్ర సుభద్ర, పంచాయతీ కార్యదర్శి భవాని తదితర అధికార యంత్రాంగం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దత్తాత్రేయ కాలనీ, ఎల్లమ్మబండలో ఎస్ఐఆర్ పనుల పరిశీలన

- ఈఎఫ్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌పై అధికారుల సమీక్ష
- ప్రతిభ కనబరిచిన టాప్–3 బీఎల్వోలకు ప్రశంసలు



**శేరిలింగంపల్లి విశాల భారతి:** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని అల్విన్ కాలనీ సర్కిల్-51 పరిధిలోని దత్తాత్రేయ కాలనీ, ఎల్లమ్మబండ ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఈఎఫ్ ఫారాల పంపిణీ, సేకరణతో పాటు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్న బీఎల్వోల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఏ ప్రతినిధులతో మాట్లాడి ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఫారాల సేకరణతో పాటు డిజిటలైజేషన్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని బీఎల్వోలకు సూచించారు. డిజిటలైజేషన్ పనుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాప్-3 బీఎల్వోలను అధికారులు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. బూత్ నంబర్ 534కు చెందిన సుహాసిని (సూపర్‌వైజర్ ప్రేమ్) తొలి స్థానం, బూత్ నంబర్ 522కు చెందిన యెలేంద్ర (సూపర్‌వైజర్ కుమార్, నోడల్ అధికారి యుగేందర్) రెండో స్థానం, బూత్ నంబర్ 494కు చెందిన శైలజ (సూపర్‌వైజర్ ముస్తఫా, నోడల్ అధికారి ఓ. సంతోష్) మూడో స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నోడల్ అధికారులు, బీఎల్వో సూపర్‌వైజర్లు, బీఎల్వోలు, స్థానికులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర




**శేరిలింగంపల్లి విశాల భారతి :** కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. బంజారా హిల్స్ ఇస్కాన్ ఆలయం, హరే కృష్ణ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై జగన్నాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రమ్మల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి రథయాత్రను ప్రారంభించారు. హరినామ సంకీర్తనలు, భజనలు, కీర్తనల మధ్య రథయాత్ర రాఘవేంద్ర కాలనీ ప్రధాన వీధుల గుండా సాగింది. రథాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో లాగుతూ 'హరే కృష్ణ' నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి హారతులు సమర్పించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు మహాప్రసాదాన్ని పంపిణీ చేయగా, కార్యక్రమం ప్రశాంతంగా, ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య ముగిసింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- నిర్వహణ పనుల కారణంగా రెండు ఫీడర్లలో కోత



**శేరిలింగంపల్లివిశాల భారతి :** నిర్వహణ పనుల కారణంగా రేపు 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు వికాస్ విద్యుత్ ఉప కేంద్రం నుంచి వచ్చే 11 కేవీ కేంద్రీయ విహార్ ఫీడర్ లో మరమ్మతులు జరగనున్నాయి. దీంతో కేంద్రీయ విహార్ అపార్ట్మెంట్లు, శ్రీమతి వంటిల్లు ప్రాంతం, చిల్డ్రన్స్ పార్క్, క్రికెట్ గ్రౌండ్ ప్రాంతం, బస్ డిపో ఎదురు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల 30 నిమిషాల వరకు వికాస్ విద్యుత్ ఉప కేంద్రం నుంచి వచ్చే 11 కేవీ రెడ్డి కాలనీ ఫీడర్ లోనూ పనులు చేపట్టనున్నారు. ఫలితంగా రెడ్డి కాలనీ, బికె ఎంక్లేవ్, సాయినగర్, సాయి జ్యోతి నగర్, శాంటియా స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.పనులు త్వరగా పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 7వ డివిజన్ సమస్యలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం



- ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు బీఆర్ఎస్ కార్పొరేటర్ కక్షసాధింపు
- చర్యలపై విచారణకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చల్లగుండ సుజాత

**పాల్వంచ, విశాలభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్‌లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా పాల్వంచ లో జరిగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 7వ డివిజన్ ఇన్‌చార్జ్ చల్లగుండ సుజాత వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని, మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలు ప్రతిరోజూ రాకపోవడంతో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే రోడ్ల వెంట పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. డివిజన్‌లోని గుట్ట ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రతి వర్షాకాలంలో వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు, ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 817 భూమికి సంబంధించిన సమస్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా, డివిజన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికంగా నివసించే ప్రాంతాల్లో మున్సిపల్ అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య పనులు చేయవద్దని సిబ్బందిపై ఒత్తిడి తీసుకొస్తున్నారని వినతిపత్రంలో ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.ప్రజల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించి, 7వ డివిజన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని చల్లగుండ సుజాత విజ్ఞప్తి చేశారు.

## మారకద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



- నర్సిరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్
- బెల్టు షాపులు మూసేద్దాం,గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచుదాం
- సుర్వి మల్లేష్ గౌడ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు

**చౌటుప్పల్ విశాల భారతి:** మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డ్రగ్స్ మరియు బెల్ట్ షాపులు నిషేధ కమిటీ ఆ గ్రామ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామంలో బెల్ట్ షాపుల వారికి మద్యపానం అమ్మకాలు జరపకుండా చూడాలని అయన తెలిపారు.డ్రగ్స్,గంజాయిలాంటి మారక ద్రవ్యాల గూర్చి కమిటీ సభ్యులకు సూచనలు చేస్తూ గ్రామంలో త్వరలో అన్ని షాపుల వారిని పిలిచి సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు.తదుపరి ఎవరైనా అమ్మకాలు జరిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అనంతరం సర్పంచ్ సర్వి మల్లేశ గౌడ్ మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా బెల్ట్ షాపులు మూసేద్దాం,గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచుదాం.అని పిలుపునిచ్చారు. గ్రామంలో పేద మధ్య తరగతి కుటుంబాల వారి సగటు ఆదాయం మద్యానికి ఖర్చవుతుందని, అందువలన కుటుంబ సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉన్నందని, మద్యం దుకాణాలకు ఎవరు సహకరించొద్దని తెలిపారు.ముఖ్యంగా యువత మద్యం బారిన పడి చెడిపోయే అవకాశం ఉన్నందని, మనకు మన గ్రామ అభివృద్ధి ప్రధమ లక్ష్యంగా చేసుకోవాలని వివరించారు.గ్రామంలోని బెల్ట్ షాపులు వారందరూ సహకరించి స్వచ్ఛందంగా మద్యం దుకాణాలు నిలిపివేయాలని ఈ సందర్భంగా అయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ సందీప్,ఆంటీ & డ్రగ్స్ బెల్ట్ షాపుల నిషేధకమిటీ సభ్యులు నల్ల జయప్రద,బొల్లు అండాలు,ముద్దం భారతి,భీమగోని మల్లేశం గౌడ్,మోదం ముత్తయ్య గౌడ్,పర్నే శ్రీధర్ రెడ్డి,ఇటికాల నర్సిరెడ్డి,పర్ని శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**శేరిలింగంపల్లి - విశాల భారతి**



కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, జన్మదినాలను ఆడంబరాలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా మిరియాల ప్రీతమ్ సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నారని కొనియాడారు.గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ప్రతి కార్యక్రమం సమాజ పురోగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సేవాభావంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, విద్యే సమాజాభివృద్ధికి మూలాధారమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, మాజీ కార్పొరేటర్ రఘునాథరెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొని మిరియాల ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిషేధిత జలపాతంలో మునిగి యువకుడు మృతి



**వాజేడు జులై 19 విశాల భారతి;** ములుగు జిల్లా వాజేడు మండల పరిధి దూలాపురం ఫారెస్ట్ అరుణాచలం పురం అటవీ ప్రాంతం లోని గుండం జలపాతం లోకి స్థానానికి దిగి హైదరాబాదుకు చెందిన అక్త్ రుద్దీన్ 25 అనే యువకుడు మృతి చెందారు. ఆదివారం సెలవు దినం కావడంతో హైదరాబాదుకు చెందిన అక్త్ రుద్దీన్ కొంతమంది యువకులు కలసి విహారయాత్రగా వాజేడు మండలం అటవీ ప్రాంతమైన అరుణాచలం మార్గం నుండి నిషేధిత గుండం జలపాతాన్ని అధికారుల అనుమతి లేకపోయినప్పటికీ ఎవరికి తెలియకుండా కొంతమంది యువకులు ఆ ప్రాంతానికి చేరుకొని సరదాగా జలపాతంలో ఈత కొడుతున్న క్రమంలో అక్తరుద్దీన్ అనే యువకుడు నీటిలో మునిగిపోయినట్లు సమాచారం వెంటనే తనతో పాటు ఉన్న స్నేహితులు మునిగిన అక్ రుద్దీన్ ను ఒడ్డుకు తీసుకువచ్చి సీపీఆర్ నిర్వహించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు, వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి సమాచారం సేకరించి మృతి దేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## గాయపడిన వెంకన్నను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు బాదావత్ సురేష్



**చిన్నగూడూరు విశాల భారతి:** చిన్నగూడూరు మండలం మేగ్యాతండా గ్రామానికి చెందిన బాదావత్ సేవూరి వెంకన్న ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో భుజానికి స్వల్ప గాయమైంది. ప్రస్తుతం ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిన్నగూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్ ఆదివారం వెంకన్న నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బాదావత్ సురేష్, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పండ్లు అందజేశారు. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను పరామర్శించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్న ఆయన, గ్రామ ప్రజలు పరస్పరం ఒకరికొకరు అండగా నిలవాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు బాదావత్ సాగర్, బాదావత్ యశ్వంత్, బాదావత్ సిద్ధూతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. వెంకన్న త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడే..

**ఫారెస్ట్ దాడులపై ట్రైబల్ ఫోరం ఆలిండియా కన్వీనర్ ముక్తి సత్యం**




**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురం మండలంలోని మనుబోతులపాడు, వేములూరు అటవీ ప్రాంతాలలో మూడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలపై జరిగిన దాడి ముమ్మాటికి ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడి అని ట్రైబల్ ఫోరం ఆల్ ఇండియా కన్వీనర్ ముక్తి సత్యం అన్నారు. ఆదివారం ఆ గ్రామాలను సందర్శించిన ఆయన దాడి జరిగినతో మాట్లాడారు. పోడు భూములు, వారి జీవన విధానం దాడులు జరిగిన తీరుతునులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీల భూ సమస్యలను పరిష్కరించి ప్రజా పాలనలో ప్రజలే ప్రముఖ పాత్ర వహిస్తారని చెప్పిన మాటలు నీటి మీద రాతలుగా మిగిలాయన్నారు. ఆదివాసీలపై దాడులు చేసిన ఫారెస్ట్ అధికారులపై తక్షణం చర్యలు తీసుకొని, పోలీస్ స్టేషన్లో ఆదివాసుల పెట్టిన కేసు పై కూడా విచారణ చేపట్టి వారికి సత్వర న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూముల బాధితులను పరామర్శించిన వారిలో ట్రైబల్ ఫోరం,న్యూడెమోక్రసీ, తుడుందెబ్బ,రైతుమహిళా సంఘాల నాయకులు గౌని నాగేశ్వరరావు, దుగ్గరపు వీరభద్రం, కల్తీ వెంకటేశ్వర్లు, సుర్ణపాక నాగేశ్వరరావు, పావురాల లాలయ్య,సాధనపల్లి రవి, గ్రామస్తులు ధర్మయ్య, నాగేశ్వరరావు, సీతారాం, ప్రమీల ఉన్నారు.

## విద్యార్థుల సురక్షిత రవాణాకు సైబరాబాద్ పోలీసుల కొత్త కార్యక్రమం

**స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌లో క్యాంపస్ వర్క్‌షాప్.. స్టూడెంట్ పోర్టల్ ప్రారంభం**



**సైబరాబాద్ విశాల భారతి :** విద్యార్థుల రాకపోకలను మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా మార్చేందుకు సైబరాబాద్ పోలీసులు చేపట్టిన స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్ (ఎస్ఎంపీ)లో భాగంగా గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో క్యాంపస్ కంప్లయెన్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలను అనుసంధానించే స్టూడెంట్ పోర్టల్ను ప్రారంభించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత అందరి బాధ్యత అని, పాఠశాలలు, తల్లిదండ్రులు, రవాణా నిర్వాహకులు, పోలీసు, రవాణా, విద్యాశాఖలు సమన్వయంతో పనిచేస్తేనే సురక్షిత రవాణా సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి విద్యాసంస్థ విద్యార్థుల రవాణాకు సంబంధించిన ప్రామాణిక విధానాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.520కిపైగా విద్యాసంస్థల్లో నిర్వహించిన సర్వేలు, పైలట్ అధ్యయనాల ఆధారంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. విద్యాసంస్థల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, సురక్షిత రవాణా మార్గాల ఏర్పాటు, వివిధ శాఖల సమన్వయం, సమస్యల పరిష్కారానికి స్టూడెంట్ పోర్టల్ ఉపయోగపడుతుందని వెల్లడించారు.కార్యక్రమంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, డీసీపీలు, టీజీఎస్ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**అశ్వాపురం, విశాల భారతి :** మండలంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. తొలుత గొందుగూడెం ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా అశ్వాపురం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుండి మొండికుంట వరకు రూ. 22 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అలాగే అమ్మగారి పల్లి గ్రామంలో సుమారు 22 లక్షల అంచనా వ్యాయామంతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న లక్ష్యంతో అన్ని రకాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడుపుతున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, డీసీసీ జిల్లా అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు తోట దేవి ప్రసన్న, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తగ్గేదేలే.. రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 మరో అరుదైన రికార్డు..!

శాండల్‌వుడ్ నుంచి రిలీజ్ తెలుగుతోపాటు గ్లోబర్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన చిత్రాల్లో టాప్‌లో ఉంటుంది కాంతార. కన్నడ స్టార్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్‌లో నటించిన పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 వచ్చిందని తెలిసందే. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ క్రియేట్ చేసింది.2025లో విడుదలై హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన భారతీయ సినిమాల జాబితాలో టాప్‌లో నిలిచిన కాంతార చాప్టర్ 1 ఖాతాలో అత్యంత అరుదైన రికార్డు నమోదైంది. బీ అజనీష్ లోక్‌నాథ్ కంపోజ్ చేసిన బ్రహ్మలక్ష సాంగ్ 1 మిలియన్స్ రీల్స్ అధిగమించిన తొలి కన్నడ పాటగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా మూవీ లవర్స్ విస్తృతంగా రీల్స్ చేయడంతో ఈ చారిత్రక మైల్‌స్టోన్ రికార్డైంది. సినిమా విడుదలైన ఏడాది దాటినా రికార్డులు క్రియేట్‌చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. డివైన్, మిథికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జయరామ్, ప్రమోద్ శెట్టి, ప్రకాశ్ తుమినాడ్, గుల్షన్ దేవయ్య ఇతర కీలక పాత్రలు పోషించారు. కాంతార 3 కూడా రాబోతుండగా.. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు సమాచారం.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.